

# మట్కా టీజర్ వచ్చేసింది

మెగా హీరో వరుణ్ తేజ్ నటిస్తున్న తాజా చిత్రం 'మట్కా'. కరుణ కుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తున్నారు. 19581982 మధ్య కాలంలో జరిగిన ఓ వాస్తవ సంఘటన ఆధారంగా తెరకెక్కుతోంది మట్కా. వైజాగ్ నేపథ్యంలో సాగే పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌గా రాబోతున్న మట్కాలో వరుణ్ ఏకంగా నాలుగు గెటప్స్‌లో కనిపించనున్నట్లు సమాచారం. నవంబర్ 14న విడుదలకానున్న మట్కా టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. "ఈ దేశంలో చలామణి అయ్యే ప్రతి రూపాయిలో 90 పైసలు నూటికి ఒక్కడే సంపాదిస్తాడు. మిగతా 10 పైసల కోసం 99 మంది కొట్టుకుంటారు" అంటూ వరుణ్ చెప్పిన డైలాగ్స్ సినిమాపై అంచనాలు పెంచేశాయి. మరి వరుణ్ తేజ్ కెరీర్ లో చాలా ప్రత్యేకంగా వస్తున్న మట్కా ఎలాంటి విజయాన్ని సాధిస్తుందో చూడాలి.

# ఆ మాటలకు బాధేసింది

సోషల్ మీడియా అందుబాటులోకి వచ్చాక సెలబ్రెటీలపై ఎవరు పడితే వారు ఎలా పడితే అలా కామెంట్స్ చేస్తున్నారు. కొన్నిసార్లు వ్యక్తిగత జీవితాలపై కామెంట్స్ చేయడం పట్ల హీరోయిన్స్ బాదపడ్డ సందర్భాలు కూడా ఎక్కువే. తాజాగా సోషల్ మీడియాలో తనపై జరిగిన ట్రోలింగ్ పై స్పందించారు హీరోయిన్ ప్రియమణి. ఈ విషయం గురించి ఆమె మాట్లాడుతూ "ముస్తాఫా రాజ్ నాకు చాలా కాలంగా తెలుసు. మా ఇష్టాయిష్టాలు కలవడంతో పెద్దల్ని ఒప్పించి పెళ్లి చేసుకున్నాం. 2016లో మాకు నిశ్చితార్థం జరిగినప్పటి నుంచి నేను ఎన్నో విమర్శలు ఎదుర్కొంటున్నాను. వేరే మతానికి చెందిన వ్యక్తిని పెళ్లి చేసుకున్నానని దారుణంగా ట్రోల్ చేశారు. ఇంకా చేస్తూనే ఉన్నారు. కొన్నిసార్లు పట్టించుకోను. కానీ ఆ మాటలకు చాలా బాధపడ్డాను. కులమతాలకతీతంగా పళ్లి చేసుకున్న స్టార్లు ఎందరో ఉన్నారు. కానీ నన్ను ఎక్కువగా టార్గెట్ చేశారు" అంటూ ప్రియమణి చెప్పుకొచ్చింది.



# మరోసారి ప్రభాస్ విలన్‌గా

ప్రభాస్ హీరోగా గోపీంచంద్ విల్లన్ చేసిన వర్షం మూవీ ఎంత పెద్ద విజయాన్ని సాధించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. దర్శకుడు శోభన్ తెరకెక్కించిన ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచింది. ఇప్పుడు ప్రభాస్, గోపీంచంద్ స్టార్ హీరోలుగా మారిపోయారు. కానీ ఆడియన్స్ మాత్రం మరోసారి ఈ ఇద్దరినీ ఒకే ఫేమ్ లో చూడటానికి ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. తాజాగా ఇదే విషయంపై స్పందించాడు గోపిచంద్. ఆయన నటిస్తున్న లేటెస్ట్ మూవీ విశ్వం త్వరలోనే విడుదల కానుంది. ఈ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా విలన్ పాత్రలు చేయడం గురించి మాట్లాడుతూ ప్రస్తుతం విలన్ గా చేయాలనే ఉద్దేశంలేదు కానీ ప్రభాస్ సినిమాలో అయితే చేస్తాను" అంటూ చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం గోపీచంద్ చేసిన ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి. ఇక విశ్వం సినిమా అక్టోబర్ 11న ప్రేక్షకుల ముందుకు రానుంది.





# కర్ణతో సూర్య బాలీవుడ్ ఎంట్రీ

తమిళ స్టార్ సూర్య బాలీవుడ్ ఎంట్రీకి రంగం సిద్ధమయ్యింది. తుఫాన్ మూవీతో డిజాస్టర్ అందుకున్న సీనియర్ డైరెక్టర్ ఓం ప్రకాష్ మెహ్రాతో సూర్య వర్క్ చేయనున్నట్లు టాక్. అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కనున్న ఈ సినిమాకు 'కర్ణ' అనే పవర్ ఫుల్ టైటిల్ ఫిక్స్ చేసినట్లు సమాచారం. ఈ సినిమాలో సూర్య సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటించనుందట. తాజాగా ఈ విషయంపై దర్శకుడు ఓం ప్రకాష్ క్లారిటీ ఇచ్చారు. ఐఫా వేదికగా మాట్లాడుతూ "హీరో సూర్యతో ఓ సినిమా చేస్తున్నానంటూ వస్తున్న వార్తలు నిజమే. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన వర్క్ జరుగుతుంది. త్వరలోనే అధికారికంగా తెలియజేస్తాను" అంటూ చెప్పుకొచ్చాడు. దీంతో సూర్య అభిమానులు ఫుల్ హ్యాపీ అవుతున్నారు. ఇక సూర్య నటించిన కంగువా త్వరలోనే విడుదల కానుంది.

# శంకర్ క్రేజ్ ఇలా పడిపోయిందా?

శంకర్ సినిమాలకు, విజన్‌కు ఒకప్పుడు ఎంత క్రేజ్ ఉండేదో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. కోలీవుడ్‌కే కాకుండా.. ఇండియన్ సినిమాకే ఐకాన్‌గా శంకర్ ఉండేవాడు. ఒకప్పుడు అయితే టాలీవుడ్ శంకర్.. రాజమౌళి అని అనుకునేవాళ్లు. కానీ ఇప్పుడు రాజమౌళి స్థాయి గ్లోబల్‌గా ఎదిగింది. శంకర్ స్థాయి తగ్గిపోతూ వచ్చింది. ఇండియన్ 2 మూవీతో శంకర్ మీద ఉన్న కొద్దిపాటి నమ్మకం కూడా అందరికీ పోయింది. శంకర్ తీసిన ఇండియన్ ఓ క్లాసిక్ అయితే.. ఇండియన్ 2, ఇండియన్ 3 అంటూ తన స్థాయి తానే తగ్గించుకున్నాడనిపిస్తుంది. ఇండియన్ 2 చిత్రీకరణ సమయంలోనే ఎన్నో అవాంతరాలు వచ్చాయి. ఎలాగోలా కష్టపడి సినిమాను ఫినిష్ చేశాడు. ఇండియన్ 2తోనే కథను పూర్తి చేసినా బాగుండేది. కానీ మూడో పార్ట్ అంటూ కథను సాగదీయడంతో అసలుకే మోసం వచ్చింది. ఇండియన్ 2 సినిమాను జనాలు తిరస్కరించారు. శంకర్ టేకింగ్, మేకింగ్‌కు జనాలు విసుగెత్తిపోయారు. కమల్ హాసన్ గెటప్పులు, యాక్టింగ్, సిద్దార్థ్ ఓవర్ యాక్షన్‌ను తట్టుకోలేకపోయారు. వెరసి ఇండియన్ 2 బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌గా నిలిచింది. ఇండియన్ 2 ఎండ్ టైటిల్స్ తరువాత ఇండియన్ 3 ట్రైలర్‌ను చూపించారు. వచ్చే సంక్రాంతికి సినిమా థియేటర్లోకి వస్తుందని చెప్పారు. కానీ సంక్రాంతికి ఈ ఇండియన్ 3 వచ్చేలా లేదు. ఇండియన్ 2 రిజల్ట్ చూసి మూడో పార్టుని కొనేందుకు ఎవ్వరూ కూడా సాహసం చేయరనిపిస్తోంది. అయితే ఇండియన్ 3 మీద ఇప్పుడు ఓ రూమర్ వైరల్ అవుతోంది. ఈ మూవీ నేరుగా ఓటీటీలోకి వస్తుందని అంటున్నారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336, EDITOR: PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999